# బోధించదానికి ఇష్టపడని బోధకుడు

**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా, అన్ని ఖండాలలోని ప్రజలపట్ల దేవునికున్న ప్రేమను అర్థంచేసుకోవడానికి, ఆయన చెడ్డవారిని కూడ ప్రేమిస్తాడని తెలుసుకోవడానికి మరియు వారు మారేలా సహాయం చేయడానికి వారి దగ్గరికి తన సేవకులను ఎందుకు పంపిస్తాడో గ్రహించడానికి పిల్లలకు సహాయం చేయి."

పిల్లల వయసులు మరియు అవసరాలకు తగినట్టుగా ఏ కార్యక్రమాన్నైనా ఎన్నుకొండి.

ఒక పెద్ద అబ్బాయి / అమ్మాయి లేదా టీచర్ యోనా కథను యోనా గ్రంథం 1వ అధ్యాయం, 2:1, 10వచనాలు మరియు 3వ అధ్యాయం ఆధారంగా చెప్పాలి లేదా చదవాలి.

చెడ్డవారంతా మారేలా వారిని ఒప్పింపజేయడానికి దేవుడు యోనాను ఒక బోధకునిగా వేరే దేశానికి పంపించాడని వివరించండి. అటువంటి ప్రజలను ఆ బోధకుడు ఇష్టపడకపోయినా, దేవుడు వారిని ప్రేమించాడు.

ఈ ప్రశ్నలడగండి (ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది)

- దేవుడు తుఫానునెందుకు పంపిచాడు? *(యోనా 1:3-4 చూడండి)*
- ఆ తుఫాను నిమ్మళించడానికి ఏం చేయాలని యోనా నావికులకు చెప్పాడు? *(యోనా 1:12)*



- నావికులు యోనాను ఎత్తి సముద్రంలో పడేసినప్పుడు అతడెందుకు మునిగి చనిపోలేదు? *(యోనా 1:17)*
- యోనా సందేశాన్ని విన్న తర్వాత నీనెవెరాజు ఏం జేశాడు? *(యోనా 3:6-8 చూడండి. అతడు పశ్చాత్తాపపడ్డాడు. మరియు తన ప్రజలను కూడ పశ్చాత్తాపపడమన్నాడు).*

పశ్చాత్తాప పడడం అంటే, పాపం నుండి వైదొలగి దేవునికి లోబడడమేనని **వివరించండి.**

- నీనెవె ప్రజలు పశ్చాత్తాపపడినప్పుడు దేవుడేం చేశాడు? *(యోనా 3:10)*

యోనా కథలోని ముఖ్యమైన అంశాలను నాటికగా ప్రదర్శించండి. ఆరాధన నడిపించే ముఖ్యనాయకునితో సంప్రదించి, పిల్లలు ఈ నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి. పిల్లలు నాటికను సిద్ధపరుస్తుండగా మీ బోధనా సమయాన్ని వారితో గడపండి. పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయం చేసేలా చూడండి.

- ఒకవేళ అన్ని పాత్రలకు సరిపోయినంత మంది పిల్లలు లేనట్టయితే కథకుడే ఆ పాత్ర పేరు చెప్పి, వారి సంభాషణను చదవాలి.
- పెద్ద పిల్లలు లేదా పెద్దవారు దేవుని స్వరం, యోనా మరియు కథకుని పాత్రలు ధరించాలి.
- చిన్న పిల్లలు - నావికులు, చేప మరియు నీనెవే రాజు పాత్రలు ధరించాలి.

**కథకుడు :** యోనా 1వ అధ్యాయం నుండి కథలోని మొదటి భాగం చెప్పి, "దేవుడేమంటున్నాడో వినండి" అనాలి.

**దేవుని స్వరం :** "యోనా! నీనెవె ప్రజల దగ్గరికెళ్ళి వారు చెడు పనులు చేయడం మానుకోవాలని చెప్పు".

**యోనా :** "నాకా ప్రజలంటే అస్సలు ఇష్టంలేదు. మరో దిక్కుకు వెళ్ళే ఓడ నెక్కుతాను".

**నావికులు :** ఓడలో ప్రయాణిస్తున్నట్టుగా నెమ్మదిగా లయబద్దంగా అటూ ఇటూ ఊగాలి. (క్రింది మాటలను గట్టిగా అరుస్తున్నట్టుగా అనాలి. "అబ్బా ఎంత భీకరమైన తుఫాను!"

"ఈ గాలి ఓడను ముంచేసేలా ఉంది!" ఈ అలలు మనలను సముద్రంలో సమాధి చేస్తాయేమో.

**యోనా :** నిద్ర నుండి లేచినట్టుగా లేస్తూ దేవునికి నాపై కోపమొచ్చింది. నన్ను సముద్రంలో పడేయండి. ఈ తుఫాను నిమ్మళిస్తుంది.

**పెద్ద చేప :** ఈదుతున్నట్టుగా యోనా దగ్గరికి రావాలి. యోనాను చూస్తూ "ఇదేదో గమ్మత్తుయిన చేపలా ఉంది. ఏదైతేనేం, నాకు బాగా ఆకలేస్తుంది. దీన్ని తినేస్తాను" అంటూ యోనాను మింగినట్టుగా చేయాలి. తర్వాత "అబ్బా! కడుపు బాగా నొప్పిగా ఉంది. మళ్ళీ బయటికి ఉమ్మివేస్తే బాగుంటుందేమో" అనాలి.

**కథకుడు :** కథలోని రెండవ భాగం చెప్పాలి (యోనా 2:1–10 మరియు 3వ అధ్యాయం)

తర్వాత "దేవుడేమంటున్నాడో వినండి" అనాలి.

**దేవుని స్వరం :** యోనా! నీనెవేకు వెళ్ళు.


**యోనా :** అయిష్టంగా నీనెవే ప్రజల వద్దకు వెళ్తాడు. వారితో "పశ్చాత్తాప పడండి మీ చెడు నడతను మానుకొండి లేనట్టుయితే దేవుడు మీ పట్టణాన్ని నాశనం చేస్తాడు".

**రాజు :** బట్టలు చింపుకొన్నట్టుగా నటించి విచారంగా నేలపై కూర్చోవాలి. తర్వాత దుఃఖంతో నేనూ, నాప్రజలు చేసిన దుష్కార్యాలను బట్టి మేమెంతగానో పశ్చాత్తాపపడుతున్నాం"

**దేవుని స్వరం :** మీరంతా పశ్చాత్తాపపడినందుకు నేనెంతో ఆనందిస్తున్నాను. మిమ్మల్ని నేనెంతగానో ప్రేమిస్తున్నాను. కాబట్టి మిమ్మల్ని నాశనం చేయను.

**కథకుడు :** నాటిక ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలుపాలి.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే, పైన ఇవ్వబడిన ప్రశ్నలను కూడ వారు పెద్దవారినడగవచ్చు.



పిల్లలు ఒక పెద్ద చేప పటం గీయాలి. ఆరాధన సమయంలో ఆ పటాలను పెద్దలకు చూపించి, మనం ప్రేమించక పోయినా దేవుడు అన్ని దేశాల వారిని ప్రేమిస్తున్నాడని ఈ పటాలు వివరిస్తాయని చెప్పాలి. వారితో మనం మాట్లాడి, చెడు పనులు మానుకొని, పశ్చాత్తాపపడి యేసునందు విశ్వాసముంచమని చెప్పడానికి వారి దగ్గరకు మనలను పంపిస్తాడు.

పశ్చాత్తాపపడి దేవుని వైపు తిరిగిన చెడ్డ మనుషుల ఉదాహరణలు చెప్పమని పిల్లలనడగండి. పశ్చాత్తాపం అంటే ఏమిటో వివరించడానికి నైపుణ్యం గల బోధకులు అందుబాటులో లేకున్నా వారు పశ్చాత్తాపపడి ఉండవచ్చు.

**కంఠత వాక్యం :** యెహెజ్కేలు 14:6 :ఇశ్రాయేలీయులకు నీవు ఈ మాట చెప్పుము – ప్రభువగు యెహోవా సెలవిచ్చునదేమనగా – మీ విగ్రహములను విడిచిపెట్టి మీరు చేయు హేయ కృత్యము లన్నిటిని మాని మనస్సు త్రిప్పుకొనుడి.

**కవిత :** యోనా 2:2,3,5 మరియు 6 వచనాలను ఒక్కొక్కరు ఒక్కొక్క వచనం చొప్పున 4గురు పిల్లలు కంఠత చెప్పాలి.



Sea Weed

నేను ఉపద్రవములో ఉండి యెహోవాకు మనవి చేయగా ఆయన నాకు ప్రత్యుత్తరమిచ్చెను.

పాతళ గర్భములో నుండి నేను కేకలు వేయగా నీవు నా ప్రార్థన నంగీకరించియున్నావు.

నీవు నన్ను అగాధమైన సముద్రగర్భములో పడవేసియున్నావు, ప్రవాహములు నన్ను చుట్టుకొని యున్నవి, నీ తరంగములును నీ కరుళ్ళును నన్ను కప్పియున్నవి.

ప్రాణాంతము వచ్చునంతగా జలములు నన్ను చుట్టుకొనియున్నవి, సముద్రాగాధము నన్ను ఆవరించియున్నది, సముద్రపునాచు నాతలకు చుట్టుకొని యున్నది.

నేను మరెన్నటికిని ఎక్కిరాకుండ భూమిగడియలు వేయబడియున్నవి.

పర్వతముల పునాదులలోనికి నేను దిగియున్నాను. నా దేవా, యెహోవా, నీవు నా ప్రాణము కూపములో నుండి పైకి రప్పించియున్నావు.

పశ్చాత్తాపపడి, దేవుని క్షమాపణను పొందడం గూర్చి పెద్ద పిల్లలు ఒక కవిత లేదా ఒక పాట వ్రాయాలి.

**ప్రార్థన :** ప్రభువా, నీవీ లోకంలోని మానవులందరినీ ప్రేమిస్తున్నావు. మమ్మల్ని ద్వేషించిన వారిని మరియు మేము ద్వేషించే వారిని కూడ నీవు ప్రేమిస్తున్నావు. వారికి యేసును గూర్చి చెప్పడానికి సందేశకులను పంపించమని నిన్ను ప్రార్థిస్తున్నాము. మావలె కాకుండా భిన్నంగా ఉండే వారిని కూడ ప్రేమించడానికి మరియు నీ సందేశాన్ని వారికి అందించడానికి మాకు సహాయం చేయి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net